# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 22-09-2025 పేజీలు : 10





### సిఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను

## పరిశీలించిన మంత్రి సీతక్క

- ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు ఆదేశించిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు.ఈ నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లను పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్ లతోకలిసి ఆదివారం పరిశీలించారు.సమ్మక్కసారలమ్మ దేవాలయం,కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు.

మిగతా 8లో...




# రుద్రేశ్వరాలయంలో

# పువ్వుల పండుగ

### రాష్ట్రం సౌభాగ్యంగా,మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21,(ప్రజాజ్యోతి):

హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో ప్రారంభోత్సవ వేడుకల్లో జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు హనుమకొండ వేయి స్తంభాల దేవాలయంలో ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్రదమై రాష్ట్రంతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి పాల్గొన్నారు.

మిగతా 4లో...

## ఎంబిబిఎస్ సీటు సాధించిన బొల్లి భవ్యశ్రీకి సన్మానం



గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్21

గణపురం మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా నాయకులు బొల్లి బాబు ప్రేమలత కుమార్తె బొల్లి భవ్య శ్రీ ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా స్వీటు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ దూడపాక శంకర్ మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య పెద్దలు ఆలూరి మొగిలి ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎలుక పెల్లి రమేష్ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం పాల్గొన్నారు

# శ్రీ భద్రకాళి దేవాలయంలో దేవ శరన్నవరాత్రి మహోత్సవాల అంకురార్పణ

**జగత్ప్రసూతికా అలంకారం హరిద్రా దర్శనం కల్పించారు**

**27 కిలోల పసుపు చూర్ణంతో హరిద్రాభిషేకం**



**హన్మకొండ 21 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగర గర్వకారణమైన చారిత్రాత్మక శ్రీ భద్రకాళి దేవస్థానంలో రేపటి నుండి ప్రారంభమయ్యే శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల కోసం ఈ రోజు (ఆదివారం) అంకురార్పణ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించబడింది. ఉదయం అమ్మవారికి నిత్యాహ్నికం అనంతరం జగత్ప్రసూతికా అలంకారం చేసి భక్తులకు ప్రత్యేక హరిద్రా దర్శనం కల్పించారు. భక్తులు సమర్పించిన 27 కిలోల స్వచ్ఛమైన పసుపు చూర్ణంతో అమ్మవారికి హరిద్రాభిషేకం నిర్వహించగా, అనంతరం వైదిక క్రతువులు, అభిషేకాలు జరిగాయి. పసుపుమయమైన అమ్మవారిని దర్శించిన భక్తులు అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం వరకు ప్రతి భక్తుడు దర్శించుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు శేష మాట్లాడుతూ.. మహాలక్ష్మి నుండే మహాకాళి, మహాసరస్వతీ ఆవిర్భవించారు. ఈ త్రిశక్తుల నుండే సృష్టి, స్థితి, లయం జరుగుతుంటాయి. కాబట్టి శరన్నవరాత్రుల ముందు రోజు అమావాస్యనాడు అమ్మవారిని జగత్ప్రసూతికా అలంకారంగా పసుపుతో అలంకరించి దర్శనం కల్పించడం సంప్రదాయం. ఇది జగత్తు ఉద్భవానికి ప్రతీక అని వివరించారు.అలాగే ఆయన మాట్లాడుతూ అమావాస్య తిథి అధిదేవతలు పితరులు. ఎలాంటి శుభకార్యానికి ముందుగా నాందీ సమారాధన జరిపే విధంగానే, దేవీ శరన్నవరాత్రుల ముందు రోజు అమ్మవారికి జగత్ప్రసూతికా అలంకారం నిర్వహిస్తారు. దీని ఫలితంగా పితృశాపాలు తొలగి, పితృదేవతల అనుగ్రహం కలుగుతుందని నమ్మకం అని తెలిపారు. పసుపుతో అలంకరింపబడి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారి రూపం ఒక అద్భుతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని అనేక మంది భక్తులు పేర్కొన్నారు. అనంతరం వాస్తు యాగం, పర్యగ్నికరణం జరిపి సాయంత్రం అంకురార్పణ ముగిసింది.సోమవారం (సెప్టెంబర్ 22) తెల్లవారు జామున 4 గంటలకు అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించబడుతుంది. దీనితో విశ్వావన నామ సంవత్సర శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆలయంలో ఘనంగా ప్రారంభమవనున్నాయి. అని రామల సునీత శ్రీ భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనర్ తెలియచేశారు.

# కిట్స్ వరంగల్‌లో ఘనంగా అంతర్గత హ్యాకథాన్




**హసన్ పర్తి, సెప్టెంబర్-21(ప్రజాజ్యోతి):** కిట్స్ వరంగల్‌లో "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025" కోసం నిర్వహించిన అంతర్గత హ్యాకథాన్ ఘనంగా జరిగింది. మొత్తం 145 సాంకేతిక బృందాలు పాల్గొనగా, విద్యార్థుల ఆవిష్కరణ, సృజనాత్మకత, సాంకేతిక సమస్యల పరిష్కార నైపుణ్యాలకు వేదికగా నిలిచింది. వీటిలో 50 జట్లను జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్యలో ఆవిష్కరణలు, వ్యవస్థాపకత పెంపొందించుకోవడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మొత్తం 21 వేదికలపై జరిగిన ప్రదర్శనలో న్యాయనిర్ణేతలు వినూత్న ఆలోచనలను అంచనా వేశారు. వెబ్ అప్లికేషన్లు, గేమింగ్, డేటా సైన్స్, సెన్సార్ సాంకేతికత వంటి విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.ఐ స్వేర్ ఆర్ ఇ విభాగాధిపతి డాక్టర్ రాజ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రపంచ సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనే నైపుణ్యాలను పెంపొందించుకుంటారని అన్నారు. కార్యక్రమం విజయవంతానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డాక్టర్ డి. కుమార్, డాక్టర్ ఎ. జ్యోతిప్రభ, డాక్టర్ కె. శివకుమార్, డాక్టర్ పి. విజయ్‌కుమార్, డాక్టర్ డి. ప్రభాకరాచారి తదితర అధ్యాపకులు, సుమారు 560 మంది విద్యార్థులు కీలకంగా సహకరించారు.

# దసరా పండుగ సెలవులకి ఊరికెళ్తున్నారా.. జర ఇల్లు భద్రం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు పలు సూచనలు, జాగ్రత్తలు**




**హన్మకొండ 21 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).** దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యత పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి.సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ఈ ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. సీపీ తెలిపారు..

# వీరన్న సన్నిధిలో చండీ హోమం



**భీమదేవరపల్లి ,సెప్టెంబరు 21(ప్రజాజ్యోతి):** తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీర భద్ర స్వామి దేవాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలనుసారం వీరన్న సన్నిధిలో చండీ హోమ కార్యక్రమం కనుల పండుగ వేద బ్రాహ్మణోత్తమల ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. భాద్రపద అమావాస్య నందు అమ్మవారికి చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ హోమం వల్ల విశేష కార్యసిద్ధి సకల చరాచర జగత్తు సృష్టికి స్థితిలయ మూల కారణమైన జగన్మాత్పనను ఆరాధించడం అనాదిగా వస్తుందని ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తొందరగా తొలుగుతాయని భక్తుల నమ్మకం అని అర్చకులు అన్నారు. అంతకుముందు జానపద యక్షగానకులు స్వామివారి చరిత్రను జానపద రూపంలో భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కిషన్ రావు ఆలయ ఉప ప్రధాన ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్ , సందీప్, శివకుమార్, కిరణ్, శ్రావణ్, శశాంకు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

**తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన ఆడబిడ్డలు**

**భీమదేవరపల్లి అక్టోబర్ 21( ప్రజాజ్యోతి)**



మండల కేంద్రంతో పాటు కొత్తకొండ, చంటయ్యపల్లికా ముల్కనూర్, గట్ల నర్సింగాపూర్, చంటయ్యపల్లి, వివిధ గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి పూలను సేకరించిన మహిళలు.. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి పూలను సేకరించిన మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం సంప్రదాయ దుస్తుల్లో గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల, చెరువుల ప్రాంతాలు, ఆట స్థలాలకు బతుకమ్మలతో చేరుకున్న ఆడబిడ్డలు ఒకచోట చేరి కోలాటాలు, బతుకమ్మ పాటలతో అలరించారు. రాత్రి వరకు ఆటలు ఆడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం ముత్త యిదువలు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని తిరిగి ఇండ్లకు చేరుకున్నారు. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ పాలకవర్గాలు ఘనంగా ఏర్పాట్లు చేశాయి.

# సోద పరామర్శ..

**పరకాల, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి):**



పరకాల పట్టణ ప్రముఖ వ్యాపారి ఇల్లందుల అశోక్ తండ్రి స్వాతంత్ర సమరయోధులు కీ,,శే,, ఇల్లందుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగడ సానుభూతిని తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, మేకల (బొంబాయి) సాంబయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ నృత్య నాటకోత్సవాలు..

## పాల్గొన్న డిప్యూటీ సీఎం, మంత్రులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి):** తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో హన్మకొండలోని కాళోజీ కళా క్షేత్రం లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉమ్మడి , వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా ఈ నాటకోత్సవాల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సిపి సన్ ప్రీత్ సింగ్, జిడబ్ల్యుఎంసి కమీషనర్ చాహత్ వాజ్ పాయి, సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆచార్య ఆలేఖ్య పుంజాల, ప్రజాప్రతినిధులు, అధికారులు కవులు, కళాకారులు, కళాభిమానులు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆచార్య ఆలేఖ్య పుంజాల బృందంచే ప్రదర్శించిన చాకలి ఐలమ్మ నాటకం గాఢమైన అభినందనలతో ముగిసింది. చరిత్రలో సమూలంగా మారిపోయిన ఓ మహిళా యోధురాలి గాధను, నేటి ప్రేక్షకులకు సజీవంగా, ఉదాత్తంగా అందించగలిగిన నాట్య ప్రదర్శన. ఈ నాటకంలో ఐలమ్మ వ్యతిరేకత, వ్యథ, పోరాటస్ఫూర్తి అన్నీ శక్తివంతంగా ఆవిష్కరిం చబడ్డాయి. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ భూసంస్కరణ చరిత్రలో ఒక అధ్యాయంగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితాన్ని ఆధునిక రంగస్థలంపై నాట్యరూపంలో తీసుకురావడం ఆచార్య ఆలేఖ్య పుంజాల బృందం గొప్ప నాటకసాహసమే అని చెప్పాలి. నాటకం ద్వారా చాకలి వర్గానికి చెందిన ఒక సాధారణ మహిళ పల్లె పాలకుల అక్రమాలకు, జమీందారి వ్యహారాలకు, శోషణకు వ్యతిరేకంగా ఎలా నిలదీసిందో ప్రబలంగా ప్రదర్శించడం జరిగింది. నాటకం ముగిసిన వెంటనే చప్పట్లు హర్షధ్వనులతో ప్రేక్షకులు స్పందించారు. నేటి తరం యువతకు చాకలి ఐలమ్మ వంటి విప్లవ మహిళల గురించి తెలియజేసే ప్రయత్నానికి విశేష ప్రశంసలు లభించాయి. అనంతరం ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ఆలేఖ్య బృంద సభ్యులకు శాలువలతో సత్కరించారు.



# పండగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం



**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 21 ( ప్రజాజ్యోతి):** దసరా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ పరిమిత వేగంలో ప్రయాణించండి. మద్యం సేవించి వాహనం నడపరాదు. రాత్రి పూట డ్రైవింగ్‌లో ప్రత్యేక శ్రద్ధ వహించండి. పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండని ఆదివారం ఘనపూర్ పోలీస్ వారు తెలిపారు. దసరా పండగ సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు సొంత గ్రామాలకు కానీ, ఇతర ప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారాని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రయాణాలలో హెల్మెట్, సీట్ బెల్ట్ దరించి, పరిమిత వేగంలో వెళ్లాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని స్టేషన్ ఘనపూర్ ఇన్స్పెక్టర్ గుజ్జేటి వేణు గారు సూచించారు. ప్రజలకు పోలీసు వారు ఈ విధంగా పలు సూచనలు చేస్తూ ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అని అన్నారు. ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. ఊళ్ళకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలన్నారు. ఆరు బయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని పేర్కొన్నారు. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందని అన్నారు. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి. సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, పోలీసు స్టేషన్ లో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలో నైనా గుర్తించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**పరకాల, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి):**



పరకాల పట్టణంలో తెలంగాణ గాంధీ, మాజీ మంత్రి, పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు బాసని దయాకర్ ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ చైర్మన్ డాక్టర్ పి. రాజేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ కోసం తన ఇల్లు ఉద్యమానికి అడ్డాగా చేసి, మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ త్యాగస్ఫూర్తి గుర్తించాల్సినదని అన్నారు. పద్మశాలి ఐక్యతకు సహకార సంఘాలను ఏర్పాటు చేసి మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ మంత్రి కాశయ్య, చిదురాల దేవేందర్, రాచర్ల అశోక్, మెండు రవీందర్, దుంపేటి నాగరాజు, సామంతుల రాజేందర్, తౌటం మధు, కుమారస్వామి, సతీష్, శ్రీధర్, నరేందర్, సంతోష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య కుటుంబంలో ఇద్దరు డాక్టర్లే..


## డాక్టర్లను ఆశీర్వదించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి):**
పరకాల పట్టణానికి చెందిన ఒక సామాన్య కుటుంబం విద్య కోసం కృషి చేసే దిశలో తన కుమారుడు, కూతురికి నేర్పిన పాఠాలు ఎంతో గుణపాఠం చెందే రీతిలో ఒక సామాన్య పెయింటింగ్ పని చేసుకుని తన కూతుర్ని చదివించి పై స్థాయికి తీసుకొచ్చి మడికొండ సంపత్ కూతురు కరీంనగర్ జిల్లా ప్రతిమ హాస్పిటల్ ఎంబిబిఎస్ సీటు సాధించడం హర్షించదగినదని పరకాల శాసనసభ్యులు శరేవూరి ప్రకాశ్ రెడ్డి దీవించారు. సంపత్ కుమారుడు, కూతురు పై స్థాయికి ఎదిగి వైద్య వృత్తితో ప్రజలకు సేవ చేయాలని తెలిపారు.

# పరకాలలో అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ

**పరకాల, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి):**



పరకాల పట్టణంలో ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు ఇంటింటా అందంగా తయారు చేసిన బతుకమ్మలను పట్టణం లోని పశువుల అంగడికి తీసుకువచ్చారు. ఆటపా టలతో, నృత్యాలు చేస్తూ మహిళలు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సాంప్రదాయ సోయ గాలను ప్రతిబిం బించే ఈ వేడుకలలో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పట్టణ ప్రజలంతా ఉత్సాహంగా హాజరై సాంప్రదాయ పండుగను ఘనంగా జరుపుకోవడం విశేషం.

# రుద్రేశ్వరాలయంలో పువ్వుల పండుగ

## రాష్ట్రం సౌభాగ్యంగా,మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21,(ప్రజాజ్యోతి):** హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో ప్రారంభోత్సవ వేడుకల్లో జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు హనుమకొండ వేయి స్తంభాల దేవాలయంలో ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్రదమై రాష్ట్రంతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ



పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని, గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అన్నారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు.అంతకుముందు హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలియజేస్తూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ ఛైర్ పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య నాటకాన్ని డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవం మన సంస్కృతి,సంప్రదాయాలకు నిదర్శనంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు..ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలో కలెక్టర్లు స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# సమాచార హక్కు చట్టం సాధన కమిటి ఎల్కతుర్తి మండల ఉపాధ్యక్షులుగా పొన్నంబోయిన మధుకర్

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** సమాచార హక్కు చట్టం ఎల్కతుర్తి మండల ఉప అధ్యక్షుని గా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన పొన్నంబొయిన మధుకర్ నీ నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు..ఈ కమిటీ ప్రజల కులాలు ప్రవేశించేందుకు మరియు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజనాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది ముఖ్యంగా శివ శక్తి అసూ శక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజల గృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు మరియు వారి సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది ఈ సందర్భంగా తన నియామకం పట్ల పొన్నంబొయిన మధుకర్



మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను అంకితం గా ఉపయోగించుకుంటానని తెలిపారు అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి, రాష్ట్ర అధ్యక్షులు సురా స్రవంతికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి..



**పరకాల, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి):** ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వ్యవసాయ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని రైతులకు యూరియా కొరత తలెత్తకుండా చూడాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా డిమాండ్ కు అనుగుణంగా సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. టోకెన్ పద్ధతిలో స్టాక్ ను బట్టి రైతులకు యూరియా బస్తాలు అందించాలని,ఇప్పటికే మనకు రావాల్సిన కోట వచ్చిందని, రైతులకు అవసరమైన యూరియా సకాలంలో పంపిణీ చేయాలని అన్నారు. కొందరు నాయకులు రాజకీయ లబ్ధికోసం యూరియా పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

# బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే రేవూరి సమీక్ష

## అంగడి మైదానం, దామెర చెరువు పరిశీలన

## బతుకమ్మ, దసరా పండుగలు విజయవంతంగా నిర్వహించాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణంలోని అంగడి మైదానం, దామెర చెరువు వద్ద జరుగనున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ప్రజలు ఆనందంగా, ఘనంగా జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలి" అని అధికారులకు సూచించారు. మహిళలు, కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నందున తాగునీరు, శానిటేషన్, లైటింగ్, భద్రత వంటి సదుపాయాలను పటిష్టంగా కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజలతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రేవూరి స్పష్టం చేశారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్

**రాయపర్తి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లారాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సర్వసభ్యులు కలిసి తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు అలాగే రాష్ట్ర కమిటీ సభ్యులకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ కు రాష్ట్రము నుండి విచ్చేసిన బృందమునకు రాయపర్తి మండలం తరపున హృదయపూర్వక ఆహ్వానము పలకడం జరిగినది. మొదటగా మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి ఉద్యమకారులు పాదయాత్రగా బస్టాండ్ వరకు చేరుకొని ఉపన్యసించడం జరిగినది.మొదటగా రజనీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు 2023 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలైన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలము, పెన్షన్ సౌకర్యములు కల్పించాలని ముఖ్యమంత్రి కోరడం జరిగినది. మండల అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్ మాట్లాడుతూ 1969 నుండి తెలంగాణ పోరాటం చేస్తూ ఉంటే 2001లో స్థాపించబడిన టిఆర్ఎస్ తెలంగాణ కొరకే ఏర్పాటు ఐ 14 సంవత్సరముల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ ప్రభుత్వము 10 సంవత్సరములు పాలించినను ఉద్యమకారుల గురించి పట్టించుకోకపోవడం చే నిరాశ నిస్పృహలకు గురైన ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ పెట్టిన మేనిఫెస్టో చూసి ఇకనైనా బాగుపడతావని ఉద్దేశంతో శా యయశక్తుల శ్రమించి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం జరిగింది. అయినను రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఉద్యమకారుల గూర్చి పట్టించుకోకపోవడం చే గత రెండు సంవత్సరాల నుంచి వివిధ రకాలుగా పోరాడినను ఫలితం లేనందున శనివారం 584 మండల కేంద్రాలలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణలోని ఉద్యమకారులందరినీ ఏకం చేయడానికి నడుము కట్టి శ్రమిస్తున్న డాక్టర్ చీమ శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని కోరినారు. జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమకారులను ఉపయోగించుకొని గద్దెనెక్కి 10 సంవత్సరములు పాలించినను ఉద్యమకారుల ఉసిత్తడకపోవడం చే ఓటమిని చవి చూడవలసి వచ్చిందని, ప్రస్తుత పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరముల కాలం జరుగుతున్న ను ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రకరకాలైన పోరాటాల చేసుకుంటూ ఈరోజు ప్రతి మండల కేంద్రానికి బస్సు యాత్రగా వెళ్లి ఉద్యమకారులను సంఘటితం చేయడం జరుగుతుంది.




ఉద్యమకారుల గూర్చి పట్టించుకోకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా చూపించుకోగలమని తెలిపినారు. చివరగా డాక్టర్ చీమ శ్రీనివాస రాష్ట్ర అధ్యక్షులు గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్థాపించి 8 సంవత్సరాల అయిందని నాటి నుండి ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు చేసినామని. తద్వారా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారుల అంశాన్ని పొందుపరచడానికి కృషి చేశామని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాలు ఇంటి స్థలము, జార?ండ్ తరహాల రూపాలు 25000 పెన్షన్ సౌకర్యం, ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ నేర్పరచాలని, ఉద్యమకారుల కొరకే ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులకు 20% వాటా కల్పించాలని, ఉద్యమకారులకు ఉచిత ప్రయాణం కల్పించాలని ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను ఇవ్వాలని ఇట్టి హామీలు ఈ సమావేశంలో ఈ  సమావేశంలోనెరవేర్చేంతవరకు ఉద్యమ కారులను సంఘటితం చేసుకొని ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపినారు.  ఇట్టి సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శిలు నాగండ్ల భాస్కర్, రావు రాజిరెడ్డి, సహాయ కార్యదర్శులు తేజ వల సంతోష్ నాయక్, ఒడుగుల వెంకన్న, ముత్యం రవి మండల కమిటీ సభ్యులు మంద యాకూబ్ రెడ్డి, ఉద్యమకారులు ఎండి నయీమ్, చెడు పాక కుమార్, దురిశెట్టి కొమురయ్య, చిన్నాల యాకయ్య, గుమ్మడవెల్లి శ్రీనివాస్, కొయ్యడ సుబ్బారావు, సంకినేని సారయ్య, వర్షపాక కుమార్, ఎస్ రెడ్డి మోహన్ రెడ్డి, సుధా గాని నరసయ్య గౌడ్, మునావత్ సేవిలాల్, తాళ్ల పెల్లి మదర్, పాశం శ్రీనివాసరెడ్డి, కులుసోత్ నందియా, ఆంగోత్ గర్జన నాయక్ మొదలగు వారలు పాల్గొనడం జరిగినది. జిల్లా అధికార ప్రతినిధి చల్లా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి గారు రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**
బాధిత కుటుంబాలకు అండగా ఎల్లప్పుడు ఎస్సార్ అర్ ఫౌండేషన్ ఉంటుందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉప్పలయ్య కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆ మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ లోబీఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు ఐత ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో '50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్' ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి తాజా మాజీ సర్పంచ్ గారె నర్సయ్య తాజా మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి  ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ పార్టీ ముఖ్య నాయకులు ఐత కుమార్, గడ్డ గురునాథం, పెద్దగోళ్ళ రాజు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, కుంట రాంబాబు, బల్లెం యాదగిరి,  పిరని వెంకన్న, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, పిరని రవీందర్, గుండె రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

**ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలకులకు గుణపాఠం చెప్పాలి**

**ఎంసిపిఐ(యు) లో చేరిన ప్రజాసంఘాల నాయకులు**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**చేన్నారావు పేట సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**



ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలక పార్టీలకు ప్రజా ఉద్యమాలతోనే గుణపాఠం చెప్పాలని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ గోర్మియా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న ప్రజాసంఘాల నాయకులు జన్ను రమేష్ అబ్బదాసి అశోక్ ముర్రి శ్రీనులకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్  కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.   అనంతరం పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో సాధించుకున్న రాష్ట్రంలో ప్రజా సమస్యలకు పరిష్కారం లేకపోగా అప్పుల కుప్పగా మారిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అందని ద్రాక్షగా మారాయని గత ప్రభుత్వాల వైఫల్యాలని ఎత్తిచూపుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రైతాంగం ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన సరైన విధంగా ఎరువులు అందించకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు సైతం సహకరించక రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయి ప్రజల అవస్థలు పడుతున్నారని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని గొప్పగా చెప్పి ఆచరణలో కొద్దిమందికే ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సమస్యల పరిష్కారానికి ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.  ఈ సమావేశంలో ఐక్య ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల నాయకులు శ్రీను మెతుకుపల్లి రాజిరెడ్డి అచ్చ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాలకుర్తిలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి

**పాలకుర్తి సెప్టెంబర్ 21/ ప్రజా జ్యోతి**



మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా లో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని ఆదివారం పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు మేడారపు సుధాకర్, పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, పోపా జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ తాటబత్తిని రమేష్ పాల్గొని మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితకాలం కుల, వర్గ ప్రాంతీయ ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని, దేశ స్వతంత్ర ఉద్యమం తో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తొలిదశ,మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన కొండ లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర నేటి తరాలకు ఆదర్శం కావాలని తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమం కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీకి తెలంగాణ జాతిపితగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని, వారి జీవిత చరిత్ర ను భావితరాలకు తెలిసే విధంగా పాఠ్య పుస్తకాలలో ముద్రించలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు,విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిదురాల నాగన్న, వైట్ల మార్గం సతీష్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు..!

**- బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళీర్పించిన**

**తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి**

**సంగెం,సెప్టెంబర్21(ప్రజాజ్యోతి):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశయంగా పోరాటంలో ప్రజలందరి నిలువ నీడ కోసం తృణప్రాయంగా ఇచ్చిన తెలంగాణ పోరాటయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల పువ్వులు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ తోలితరం ఉద్యమకారుడు మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీపడకుండా హైదరాబాదు నడిఒడ్డున జలదృశ్యంలోని తన సొంత భూమిని మూడు తరాల ఉద్యమ నాయకుడు తెలంగాణే శ్వసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి 90 ఏళ్ళ వయసులో జ%శీ%తర్ మాంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ"అని అన్నారు,మనందరం పోరాడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తెలంగాణ గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ



వర్ధంతి సందర్భంగా మనమిచ్చే ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ,ఉపాధ్యక్షులు ఇప్పకాయల రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల మనోహర్,కమిటీ సభ్యులు బిట్ల రామకృష్ణ,బిట్ల తిరుపతి,కందకట్ల వెంకటేశ్వర్లు,కందకట్ల సంపత్,ఇప్పకాయల విజయ్ ప్రకాష్,అందే కృష్ణమూర్తి,అవధూత వెంకటేశ్వర్లు,పేరాల లక్ష్మీనరసయ్య,బిట్ల లక్ష్మణ్,బిట్ల రామ్మూర్తి,బిట్ల శ్రీను,బిట్ల వేణు,నల్ల రాజు,నల్ల శంకర్,చిందం వీరస్వామి,పులిపాటి లింగమూర్తి,మధు,తదితరులు పాల్గొన్నారు

# దసరా పండుగకి ఉరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**రాయపర్తి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లాలోని పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధి గ్రామాలలో దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, ప్రజలు విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యత గా పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు అన్నారు.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు




తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది అని తెలిపారు.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి అనిసోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళు న్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి అన్నారు.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి అని తెలిపారు.ఊరు వెళు న్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్స్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని సీపీ తెలిపారు.

## ఎంగిలి పూల బతకమ్మ వేడుకలకు ముస్తాబైన సీతారామచంద్రస్వామి దేవాలయం

**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి**

బతుకమ్మ పండుగ మొదటి రోజైనా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయం లో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రామకృష్ణ ఆచార్యులు మాట్లాడుతూ తెలంగాణ ఆచార సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌర వాన్ని చాటే పూల పండుగ ఈ బతుకమ్మ పూల పండుగ అన్నారు. ప్రతి సంవత్సరం భద్రపద మాస అమావాస్య నుండి మహర్నవమి వరకు తొమ్మిది రోజులు పూల పండుగ బతుకమ్మ ను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆడుకుంటారని చివరిరోజైనా 9వ రోజు సమీపంలోని మంచి నీళ్ల చెరువులో నిమజ్జనం చేస్తారని తెలిపారు. తెలంగాణలో అతి గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు ప్రకృతిని ఆరాధించే పండుగ



బతుకమ్మ పండుగ అన్నారు. చిన్నలు పెద్దలు మహిళ లు సమిష్టిగా కలిసి ఆడి పాడే గొప్ప పండుగ అన్నారు. బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులు, బొడ్డెమ్మ వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోకి మహిళలు వందలాదిగా తరలివచ్చి బతుకమ్మ. ఈ సందర్భంగా దేవాలయం చుట్టూ ఏర్పాటు చేసి మైక్ సెట్ పెట్టీ కన్నుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఘనంగా మహాలయ అమావాస్య (పిత్రృ అమావాస్య)పర్వదినం

**పిత్రృ దేవతలకు తర్పణం చేస్తున్న ప్రజలు**

**రాయపర్తి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోమహాలయ అమావాస్య (పిత్రృ అమావాస్య) ను పురస్కరించుకొని గ్రామాలలో ప్రజలు చనిపోయినటువంటి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తెల్లవారేసరికి స్నాన పానాధులు ఆచరించి సాహిత్యం అనగా బియ్యం పప్పు ఉప్పు నూనె కూరగాయలు పెరుగు మొదలగు దినుసులను చేటలలో తీసుకుని వెళ్లి ఆ యొక్క గ్రామాల బ్రాహ్మణోత్తముల ఇంటికి లేదా దేవాలయాలకు వెళ్లి సాహిత్యాలను సమర్పించి వారి ఆశీర్వాదాలు తీసుకుంటున్నారు. మహాలయ అమావాస్య ప్రతి సంవత్సరం భాద్రపద మాసం కృష్ణ పక్షం అమావాస్య రోజున వస్తుంది అని తెలిపారు.దీంతో గ్రామాలలో పండుగ వాతావరణం ఉదయాన్నే నెలకొంది. ప్రతి ఒక్కరు కోళ్లను కోసుకొని తీసుకుని వెళ్లి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వంటలు చేసి బంధువులను పిలుచుకొని భుజిస్తుండటం తో కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లి విరుస్తున్నాయి.బియ్యం,పప్పు, ఉప్పు,కూరగాయలు బ్రాహ్మనో త్తములకు అందజేత. సందర్భంగా బ్రాహ్మణ ఉత్తములు మాట్లాడుతూ వారి పూర్వీకులు చనిపోయిన తేదీలు గుర్తు లేక ఈ పెద్దల పండుగ (మహాలయ అమావాస్య)పర్వదినాన్ని పురస్కరించుకొని వారికి తర్పణాలను అందిస్తుంటున్నారని, పిత్రృదేవతల ఆశీస్సులు తీసుకుంటు న్నారని తెలిపారు.

## అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :**



గర్భిణి మహిళ అంబులెన్స్ లో ప్రసవం అయిన ఘటన పాలకుర్తి మండలంలోని మల్లంపల్లిలో జరిగింది. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తి మండలం మల్లంపల్లి పెద్ద తండా కి చెందిన గుగులోతు సుమన్ భార్య గుగులోతు సరిత (23), పురిటి నొప్పులతో 108కు సమాచారం ఇవ్వగా, సమాచారం అందుకున్న కొడకండ్ల 108 అంబులెన్స్ సిబ్బంది మల్లంపల్లి కి వెళ్లి సరితను ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది (ఈఎంటి) టెక్నీషియన్ బాకీ మల్లేష్ సరితకు పురుడు పోశారు. కాన్పులో ఆడ శిశువు జన్మించగా, శిశువు, తల్లి ఇద్దరు క్షేమంగా ఉన్నారని, వారిని వర్దన్నపేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేర్పించినట్లు తెలిపారు.

## ఖాదర్ పేట గ్రామంలో ఎల్ఓసి తో ఆసరగా నిలుస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

**చెన్నారావుపేట సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**



చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు గూడ మహేందర్, నాయకులతో కలిసి గ్రామ పంచాయితీ ఆవరణలో లబ్ధిదారుడు అయినా కూస వెంకట్ రెడ్డికి సీఎం సహాయ నిది 16000 వేల రూపాయల చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గూడ మహేందర్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది మెరుగుపడ్డ వారికి పార్టీలకతీతంగా ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలిచే పథకం సీఎం సహా నిధి అని అన్నారు. అదేవిధంగా పేద ప్రజల కష్టాలను గుర్తించి వారి సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి అర్హుడికి సహాయం చేరడం కాంగ్రెస్ ప్రభుత్వ హృదయాన్ని చూపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు (పాత్రికేయులు) కూస సుదర్శన్ నాయకులు ఉప్పుల దేవేందర్, పెండ్లి రాజేందర్, కూస కుమారస్వామి, సాయిబాబు, చాపల మధుకర్,పెంతల రాజు, చెవ్వ యాదగిరి, గూడ రవీందర్, కొత్తపల్లి వెంకటేష్, ముస్కు బుచ్చయ్య,అశోక్,కూస ఎల్లయ్య గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కూస కరుణాకర్,గుంటి రాజశేఖర్ పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడే మహిళలకు డీజే బాక్స్

### ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని పేరుకవేడు గ్రామంలో బతుకమ్మ ఆడుకునే మహిళలకు ఆదివారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి డీజే బాక్సు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం బతుకమ్మ ఆడే మహిళలకు డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేసి నట్లు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో స్థానిక మహిళల వినతి మేరకు, ఇటీవల ఇచ్చిన హామీ మేరకు ఆదివారం బతుకమ్మ ఆడుతున్న మహిళలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే బాక్స్ సెట్ ను పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.కొబ్బరికాయ కొట్టి డీజే బాక్స్ సెట్ ను ప్రారంభించిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్,మండల పార్టీ



ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు లక్ష్మన్, ఫౌండేషన్ సభ్యులు సాయి కిరణ్, గాడిపెల్లి సాయి, అనిల్ స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య, ఎండీ అంజాద్, ముంజ రాజు, అనిత, నిమ్మల మల్లయ్య, గౌడుగు యాకయ్య, మల్లంపల్లి యాకయ్య, నిమ్మల రాజు, బండి ఎల్లయ్య, నాన్నబోయిన ఉప్పలయ్యలిల, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో మహా అన్నదానం



**కాళేశ్వరం. సెప్టెంబర్. 21, ప్రజాజ్యోతి**

పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో మహాదేవపూర్ వాస్తవ్యులు నూక సత్యనారాయణ,వారి స్నేహితులబృందం ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. పితృపక్షాలను పురస్కరించుకొని ఆదివారం అమావాస్య చివరి రోజున అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ చేర్మెన్ కోట రాజబాబు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. మహా అన్నదాన కార్యక్రమానికి వెయ్యి మంది భక్తులు హాజరైనారు. ఈ మహా అన్నదానానికి మహాదేవపూర్ సింగిల్ విండో చేర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ మమత నాగరాజు, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ గందెసిరి సత్యనారాయణ, మంగాని అశోక్, సీనియర్ నాయకులు గందెసిరి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి,అవినీతి రెండు పార్టీల చరిత్ర

### బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్

**టేకుమట్ల సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల మండలంలో గత కొన్ని రోజులుగా కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు మీరంటే మీరు ఇసుక దొంగలని ఒకరి మీద ఒకరుఆరోపణలు చేసుకుంటూ పగటి వేషగాళ్ల లాగా ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని మరియు అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ హాజరై మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బీఆర్ఎస్ పార్టీ గండ్ర వెంకటరమణారెడ్డి అనుచరులు ఇసుక దందా చేస్తున్నారని వెలిశాల గుట్టలు అక్రమంగాఆక్రమించుకున్నారని నేను ఎమ్మెల్యేగా గెలిస్తే ఇసుక అక్రమ దందా చేస్తున్న అతని అనుచరులను వెలిశాల గుట్టలను అక్రమంగాఆక్రమించుకున్న రమణారెడ్డిని అరెస్టు చేయిస్తానని అనేక ఆరోపణలు చేసి ఇప్పుడు అధికారంలో కి వచ్చిన ఎమ్మెల్యేగా ఉండి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా తాను కూడా సామంతులను పెట్టుకుని దోపిడీ కొనసాగిస్తున్నట్టుగా, దోపిడీకి సహకరిస్తున్న ట్టుగా కనపడుతుందన్నారు.కాంగ్రెస్ బీఆర్ఎస్ నువ్వంటే నువ్వు దొంగ అని అనుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు,నిజానికి వాళ్ళిద్దరూ ఇసుక దొంగలేనని ప్రజలు గమనిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు టేకుమట్ల మండలంతో పాటు రాష్ట్రమంతటా ఆ పార్టీ నాయకులు అక్రమ ఇసుక రవాణాతో వేల కోట్ల ప్రజా ధనం దోచుకున్నారని అన్నారు.మండలంలో పగలు రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా నిరాటంకంగా జరుగుతుంది,పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో జరుగుతున్న అక్రమ ఇసుక దందా పై పోలీసు రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో జిల్లా మరియు రాష్ట్ర పార్టీ నాయకుల నేతృత్వంలో ఆందోళనను ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గాజుల అజయ్,బండారి సమ్మయ్య,బిజెపి జిల్లా నాయకుడు కూర సురేందర్ రెడ్డి,మండల నాయకులు శ్రీపతి రవి, మండల ఉపాధ్యక్షుడు అంకల స్వామి,చాటకోళ్ల తిరుపతి,సంధ్య, ప్రభాకర్,పంజాల కుమార్ గౌడ్,శక్తి కేంద్ర ఇన్చార్జ్ దేశెట్టి మహేందర్,సోషల్ మీడియా ఇన్చార్జి చిలుక మహేందర్, దేశెట్టి లక్ష్మయ్య, అనీలు,బూతు అధ్యక్షులు మంద వెంకటేష్,కన్నూరు సాదయ్య,శ్రీనివాస్, సాయి కిరణ్,శ్రీపతి శివ,మేకల వీరారెడ్డి, ఎడ్ల శ్రీకాంత్ తదితరులు పాలుగోన్నారు.

# ప్రకృతి సంపదను కాపాడేది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి న్యూస్**

భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రకృతి సంపదను ప్రజా సంపదను అందిన కాడికి దోచుకు తిని వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్న దొంగలు గండ్ర వెంకటరమణారెడ్డి, జ్యోతి దంపతులు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలోని ఇసుక వనరులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటున్న నిరుపేదలకు చౌకగా అందాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఇసుక పాలసీ పై ప్రత్యేక దృష్టి సారించి అధికారుల సమీక్ష నిర్వహించి ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి షరతులు లేకుండా ఇసుకను అందిస్తున్న విషయం తెలుసుకొని జీర్ణించుకోలేని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.వెంకటరమణారెడ్డి దంపతులు గత దశాబ్ద కాలంగా టేకుమట్ల,చిట్యాల, మొగుళ్ళపల్లి వాగులలోని ఇసుకను ఇష్ట రీతిన బిల్డర్లకు అమ్ముకొని వేల కోట్లు కూడా పెట్టుకుని నేడు ఇసుక దోపిడికి గురవుతుందంటూ, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి అంటు రైతులపై లేని ప్రేమను చూపించడం విడ్డూరంగా ఉందన్నారు.మీ అక్రమాలు దోపిడీలను చూసే నియోజకవర్గ ప్రజలు నీకు ఓటు వేయకుండా చిత్తుగా ఓడించిన సంగతి మర్చిపోవద్దని సూచించారు.అధికారం కోల్పోయి ఆందోళనలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలు మాట్లాడేముందు,ప్రస్తుత పరిస్థితికి కారకులు ఎవరో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.లేనిపోని విమర్శలు చేస్తూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వాన్ని బదనాం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్,ధర్నా అధ్యక్షులు పెరుమాడ్ల క్రాంతిగౌడ్,మండల నాయకులు వంగ నరేష్,కోరేచందు.గొల్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, యూత్ అధ్యక్షుడు కొల్గూరి అనిల్,నూనెటి రమేష్,మండలయూత్ నాయకులు,బొల్లెపల్లి శ్రీకాంత్, సతీష్,రాజేందర్,విష్ణు,పెసరు విగ్నేష్,అనిల్,రాజు,పాల్గొన్నారు.

# బొమ్మకూరులో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు...

**ప్రజా జ్యోతి నర్మెట్ట**

బతుకమ్మ పండుగ మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని బొమ్మకూరులో బొడ్రాయి దగ్గర ఘనంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణ ఆచార సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్నీ చాటీ చెప్పే పూల పండుగ ఈ బతుకమ్మ. పూల పండుగ,ప్రతి సంవత్సరం భద్రపద మాస అమావాస్య నుండి మహర్నవమి వరకు తొమ్మిది రోజులు పూల పండుగ బతుకమ్మ ను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆడుకుంటారని చివరిరోజైనా 9వ రోజు సమీపంలోని మంచి నీళ్ల చెరువులో నిమజ్జనం చేస్తారు. తెలంగాణలో అతి గొప్ప పండుగ బతుకమ్మ, ప్రకృతిని ఆరాధించే



బతుకమ్మ పండుగ. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో ఆడి నిమజ్జనం చేశారు.

# అంతర్జాతీయ శాంతి దినోత్సవం

## ప్రపంచ సమన్వయానికి పిలుపు

ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్ 21



అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జగ్గయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు తంగళ్ళపల్లి కుమారస్వామి గారు శాంతి ప్రాధాన్యంపై స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు. కుమారస్వామి ఉద్బోధిస్తూ"శాంతి అనేది కేవలం యుద్ధం లేని స్థితి కాదు, పరస్పర గౌరవం, సహనం, సమానత్వం వంటివి నిత్యజీవనంలో ఆచరణలో పెట్టినప్పుడే సాధ్యమవుతుంది. మన గ్రామాల్లో పొరుగువారితో సహకారం, పర్యావరణ పరిరక్షణలో సహకార భావం, ఇవే శాంతి యొక్క నిజమైన ప్రతిరూపాలు" అని అన్నారు. ఇటీవల కొత్తపల్లి గోరి మండలం పరిసరాల్లో కరువు సమయంలో రైతులు ఒకరికి ఒకరు నీటి వనరులు పంచుకోవడం, పంటలను రక్షించుకోవడంలో సహకరించడం, వంటి సంఘటనలు, శాంతి, ఐక్యతకు నిదర్శనమని ఆయన ప్రస్తావించారు. గ్రామ యువత కలిసికట్టుగా చెట్లు నాటిన "పచ్చదనం" కార్యక్రమం కూడా స్థిరమైన శాంతి కోసం స్థానికంగా తీసుకున్న మెరుగైన చర్యగా పేర్కొన్నారు. ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన థీమ్ ప్రకారం శాంతి, పర్యావరణం, సమాజ అభివృద్ధి కోసం ప్రతీ వ్యక్తి చురుకైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు స్నేహభావాన్ని పెంపొందించుకోవడం, తగాదాలను చర్చలతో పరిష్కరించుకోవడం, శుభ్రతా కార్యక్రమాల్లో పాల్గొనడం ముఖ్యమని తెలిపారు. కుమారస్వామి గారు చివరిగా "శాంతి ఒక్క రోజు కార్యక్రమం కాదు,ప్రతిరోజు మన ఆచరణే శాంతి యొక్క శాశ్వత మార్గం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్థానిక యువత మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమ నేపథ్యంలో నేటి ప్రజావాణి ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ (పరిపాలన) కారణాల వల్ల నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని మాత్రమే రద్దు చేసినందున ప్రజలు ఈ విషయాన్నీ గమనించాలని ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ కోరారు.

# వెంకటాపురంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు..

### మహిళలతో బతుకమ్మ ఆడి ఉత్సాహపరిచిన బీఆరెస్ యువనాయకుడు న్యాలా అశోక్ యాదవ్



సంగెం,సెప్టెంబర్21(ప్రజాజ్యోతి): మండలంలోని వెంకటాపురం గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున రాత్రి బతుకమ్మ పండుగను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. సంబరాల్లో యాదవసంఘం కుల పెద్ద మనిషి గ్రామ బొట్టదారుడు బీఆరెస్ యువ నాయకుడు న్యాలా అశోక్ యాదవ్ కుటుంబ సమేతంగా పాల్గొని మహిళలు,యువతులు, చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా న్యాలా అశోక్ యాదవ్ మాట్లాడుతూ..పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత మహిళలు పాల్గొన్నారు

# ప్రజలారా దసరా పండుగకి ఊరికెళ్తున్నారా...జర ఇల్లు భద్రం..!

### - దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### - పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్





సంగెం,సెప్టెంబర్21(ప్రజాజ్యోతి): దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పర్వతగిరి సిఐ రాజగోపాల్ ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు,విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు బాధ్యత పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా పర్వతగిరి సిఐ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు

-సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం సెక్యూరిటీ అలారం మోషన్ సెన్సర్ ను ఏర్పాటు చేసుకోవడం మంచిది

-తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్‌స్టేషన్ లో లేదా మీ గ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం

-ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు వెండి ఆభరణాలు డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు

-మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది

-నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్ సెక్యూరిటీ గార్డ్/సర్వెంట్ గా నియమించుకోవాలి

-సోషల్ మీడియాలో మీ లొకేషన్,ట్రావెల్స్ ప్లాన్స్,ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి

-మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని,పరిసరాలను లైవ్/ప్రత్యేక్షంగా చూసుకోవచ్చు. సెక్యూరిటీ సర్వేలెన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి

-ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి

-ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్,పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది

-మీ గ్రామం పట్టణం కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి డయల్ 100కు కాల్ చేయండి

-ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని సిఐ రాజగోపాల్ తెలిపారు

# సిఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

### - ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలి

### - అధికారులకు ఆదేశించిన మంత్రి సీతక్క







ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లను పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్ లతోకలిసి ఆదివారం పరిశీలించారు. సమ్మక్కసారలమ్మ దేవాలయం,కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈనెల 23న మేడారానికి సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారని,ఛాపర్ ద్వారా మేడారం చేరుకుంటారని, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం, మేడారం మహా జాతరకు సంబంధించిన పనులను శంకుస్థాపన, అధికారులు, పూజారులతో సమీక్ష సమావేశం ప్రెస్ మీట్ అనంతరం గుడి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన,సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధిపై డిజైన్లను విడుదల చేయనున్నారని వివరించారు. సమ్మక్క సారలమ్మ దేవతలపై ముఖ్యమంత్రికి అపార నమ్మకం ఉన్నదని, మేడారంకు సిఎం రావడం చాలా సంతోషకరమని అన్నారు. సిఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శభరీష్ ల ఆధ్వర్యంలో అన్నిఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అంతకు ముందు మేడారం ఐటిడిఏ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క సిఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి,అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,ఈఓ వీరస్వామి,ఏపిఓ వసంత రావు,ఇంజనీరింగ్ శాఖల అధికారులు,జిల్లా స్థాయి అధికారులు,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



టేకుమట్ల సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి న్యూస్

తెలంగాణలో బతుకమ్మ పండుగ ఆశ్వయుజ మాసంలో వచ్చే అమావాస్య రోజున బతుకమ్మను భక్తిశ్రద్ధలతోపేర్చుతారు ఆడపడుచులు అందరూ సాయంత్రం చావడి వద్దకు తీసుకొచ్చి బతుకమ్మ ఆడుతారు.ఆశ్వయుజ మాసం ఆరంభం అమావాస్యరోజునుంచి 'బతుకమ్మ'వేడుకలను 9 రోజులపాటు ఎంతో ఉత్సాహంగాజరుపుకుంటారు.బతుకమ్మ పండుగలో మొదటి రోజైన'ఎంగిలిపువ్వు' బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. ఎంగిలి పువ్వు అనడానికి కారణం బతుకమ్మను పేర్చడానికి వాడే పువ్వులను ఒకరోజు ముందే తెంపుకొచ్చి వాటిని వాడిపోకుండా నీళ్లలో వేసి మర్నాడు 'బతుకమ్మ'గా పేరుస్తారు.అందుకే మొదటి రోజును ఎంగిలిపువ్వు అంటారు.బతుకమ్మను పేర్చడానికి సేకరించిన పూలనుప విత్రమైనవిగాభావిస్తారు.భక్తిభావంతో పవిత్ర మనస్సుతో పూలనుసేకరిస్తారు. పూలను అంచెలంచెలుగా తిరొక్క పువ్వుతో పెర్చుతారు.ఆ పూల కాడలు చేతులతో సమానంగా చించి వేయాలి.కత్తితో కోసినా... నోటితో కొరికినా ఆ పూలు ఎంగిలైమలినమవుతాయి.ఇలా పూర్వ కాలంలో కొందరు మహిళలు నోటితో కొరికి పేర్చడంతో అప్పటినుంచిపెత్రామా స(పెద్దల అమవాస్య) సందర్భంగా ఆడే బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ అని అంటారని ప్రతీతి. అమావాస్య రోజు నుంచి తొమ్మిది రోజులపాటు ఆడపడుచులందరూ పాత పాటలతో ఆడుతారు.ఈ పండుగ వచ్చిందంటే చాలు ఆడపడచులు తమ సొంత ఊళ్ళకు చేరుకుంటారు.పెళ్లి కావాల్సిన వారు పండుగ తొలిరోజు నుంచి తొమ్మిది రోజులపాటు బతుకమ్మను గౌరమ్మగా కొలిస్తే మంచి వరుడు రావడంతోపాటు సౌభాగ్యం కలకాలం నిలుస్తుందని ప్రజల నమ్మకం.

# ఈనెల 23వ తేదీన మెగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** పదవ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ శ్రీ సాయిరాం కన్వెన్షన్ లో ఈనెల 23వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్, వేద ఆయుర్వేద పంచకర్మ ఫిట్నెస్ శాఖలు సంయుక్తంగా మెగా ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నం దున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆయుష్ ఆయుర్వేద డాక్టర్లు మమత, అంజిరెడ్డి తెలిపారు. మెడ నొప్పి, నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పులు, చర్మ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నందున రోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి

## టఫ్ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్



నల్లబెల్లి/ సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి)

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టఫ్) రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ (సీనన్న) బస్సు యాత్రలో భాగంగా ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి విచ్చేశారు. బస్టాండు ఆవరణలో ఆయనకు స్థానిక నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కారం అందించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ర్యాలీగా వెళ్లి పూలమాలలు అర్పించారు.ఈ సందర్భంగా అమరవీరులకు జోహార్లు అర్పించిన డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షతో రూపుదిద్దుకున్న రాష్ట్రం అనేకమంది త్యాగధనుల ఆత్మార్పణ ఫలితమే. అలాంటి ఉద్యమకారులకు రక్షణ, గౌరవం కల్పించడం ప్రతి ప్రభుత్వ ధర్మం అని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 250 గజాల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, 25 వేల రూపాయల పెన్షన్ వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జార?ండ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో మాదిరిగానే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని, కేసులకు గురై, వయోభారం, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ఉద్యమ బంధు వంటి ప్రత్యేక పథకం, ఉద్యమ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమకారుల త్యాగాలను గౌరవించే విధానంలో మరో ఉద్యమం చేయక తప్పదని పిలుపునిచ్చారు.ఈ సభకు ఉమ్మడి జిల్లా చైర్మన్ రజినీకాంత్, జిల్లా టఫ్ కో-కన్వీనర్ గుబ రాజు, జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు, టఫ్ మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు కొయ్యడ కుమారస్వామి, ఓదెల రవి, కొత్తగట్టు ప్రభాకర్, పల్లికొండ రవి, నల్లబెల్లి మాజీ సర్పంచ్ కొత్తపల్లి కోటిలింగాచారి, దేవేందర్, మామిండ్ల పెద్ద ఐలయ్య, ఎండి ఉస్మాన్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పండగ పూట కనీసం లైట్లు కూడా ఏర్పాటు చేయలే...





ప్రజా జ్యోతి న్యూస్ //నర్మెట

స్థానిక హన్మ తాపూర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో కనీసం లైట్లు లేని పరిస్థితులలో తొలి రోజు ఎంగిలి బతుకమ్మను నిర్వహించుకు న్నారు. కనీసం లైట్లు ఏర్పాట్లు చేయకపోవడంపై గ్రామపంచాయతీ సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అలాంటి పండుగ రోజు కనీసం లైట్లు ఏర్పాటు చేయకపోవడంపై చాలా బాధాకరం.

# అక్కరాజుపల్లిలో ఎంగిలిపూల బతుకమ్మ వైభవం



**తరిగొప్పుల సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :**

తెలంగాణ ఆడపడుచుల ఆధ్యాత్మికత సాంప్రదాయాల సమ్మేళనమైన పూల పండుగ బతుకమ్మ పండుగ అక్కరాజుపల్లి కార్యదర్శి రత్న మరియు రెయిన్బో యూత్ మరియు యూనిక్ యూత్ సహకారం తో గ్రామంలో పండుగ ఘనంగా సాగింది. ఎంగిలిపువ్వుల పరిమళాలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ గ్రామ మహిళలు గీతాల గానంతో, ఆటపాటల రాగంతో వాతావరణాన్ని మంత్ర ముగ్ధమయ్యేలా తీర్చిదిద్దారు.ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే ఈ పండుగలో ప్రతి మహిళ ఆత్మీయతతో, ఆనందోత్సాహంతో నిండిపోయింది. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాడిన గీతాలు గ్రామమంతా ప్రతిధ్వనిస్తూ ఆధ్యాత్మిక తరంగాలు విరజిమ్మాయి.ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ అరుణ మాజీ వార్డ్ మెంబర్స్ అంకం నవ్య లావణ్య, జెనమ్మ గ్రామస్థులు కళ్యాణి రమ మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొని పండుగ శోభను మరింత జీవనోత్సవంగా మార్చారు.

# లంబాడీల ఆత్మగౌరవ సభ సన్నాహక సమావేశ జిల్లా కమిటీ ఎన్నిక



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో లంబాడీల ఆత్మగౌరవ సన్నాహక అత్యవసర సమావేశం భూక్య అమర్ సింగ్ అధ్యక్షతన అడహక్ కమిటిని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లాల్లో ఉన్న లంబాడీలు,మాజీ ప్రజా ప్రతినిధులు,అభిమానులు శ్రేయోభిలాషులు 10 మండలాల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సమావేశంలో షెడ్యూల్ ట్రైబ్స్ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని అసత్య ప్రచారాలు చేస్తున్న వారికి లంబాడీలు వలసవాదులు కాదని మూలవాసులని తెలిపారు.లంబాడీలు 1911 వ సంవత్సరం నుండి బ్రిటిష్ పాలనలో లంబాడీలుగా మేము ఉన్నామని కానీ కొందరూ రాజకీయ నాయకులు దుష్ప్రచారం చేయడం సమంజసం కాదని తీర్మానం చేయడం జరిగింది.రేపటి రోజున ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉన్న లంబాడీలతో భారీ శాంతి యుత ర్యాలీతో పాటుగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని ఈ సన్నాహక సమావేశంలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహా నాయక్, కోశాధికారి కుమార్ పొద్య, మాజీ పార్లమెంట్ సభ్యుడు సీతారాం నాయక్,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,భూక్య జంపన్న, భూక్య రాజు నాయక్,కొర్ర రాజు నాయక్,ధరావత్ దేవా నాయక్,డాక్టర్ పోరిక ప్రశాంత్,డాక్టర్ మూడ్ రాజా,భూక్య రామల్, భూక్య పాప నాయక్, జరుపుల బాలు నాయక్, అంగోత్ రాజు నాయక్, బాదావత్ బబ్లు,భానోత్ రాజేశ్వరి,తిరుపతి,సదర్ లాల్,పోరిక సర్పంచ్ కుమార్,గుగులోత్ చందూ లాల్,భూక్య భద్రునాయక్, అజ్మీర సురేష్,గుగులోత్ తిరుపతి,పోరిక కిషోర్, అజ్మీర వినోద్,పోరిక రాహుల్ నాయక్,పోరిక జగన్ నాయక్,భూక్య రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు

## గణపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్21**
గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. రాజేందర్ మాట్లాడుతూ భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత గండ్ర సత్యనారాయణ రావు పై తప్పుడు ఆరోపణ చేయడం,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్యనారాయణ రావు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక సత్యనారాయణ రావు మీద తప్పుడు ఆరోపాలు చేసివారికి ఖబర్దార్ అని హెచ్చరించారు. తన సొంత అవసరాల కోసం పార్టీ మారి కాంగ్రెస్ కార్యకర్తలను నిలువునా ముంచిన మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడే అర్హత లేదన్నారు, తన భార్య పదవి కోసం పార్టీ మారిన వ్యక్తి..మీ సొంత అవసరాల కోసం ఇసుకను జిఎంఆర్ నిర్మాణాల కోసం వాడుకోలేదని సూటిగా ప్రశ్నిస్తున్నారు. పెట్రోల్ ట్యాంకర్లలో కర్రను రవాణా చేసింది నిజం కాదా అని ప్రశ్నిచారు మీ ప్రభుత్వ హయాంలో తెగిన చెరువులను కట్టలను మరమ్మత్తులు చేయించి రైతులకు అండగా నిలిచిన నాయకుడు జి.ఎస్.ఆర్ మీ స్వలాభం కొరకు మైలారం గుట్టపై ఉన్న 200 ఎకరాల ప్రభుత్వ భూమి లీజుకు తీసుకొని ఆయిల్ ఫామ్ పెట్టాలనుకున్నది మీరు. వాటిని మా ఎమ్మెల్యే ప్రజా పాలన కొరకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇండస్ట్రియల్ పార్క్ హబ్ గా ఏర్పాటు చేశారు మైలారం గుట్టలను కబ్జా చేసింది ఎవరు కబ్జాల కోర నుండి విడిపించి ఎడ్యుకేషన్ అబ్బుగా మార్చారు మా ఎమ్మెల్యే. విద్యావ్యవస్థ నిర్వీర్యం చేసి గత పది సంవత్సరాలుగా



మండలాలలో ఎంఈఓ లను కూడా నియమించలేదు మీ ప్రభుత్వం.గెలిచిన 20 నెలల వ్యవధిలో ఇంటర్నల్స్ రోడ్స్ ఆయకట్ట రోడ్స్. వేసిన ఘనత మా ఎమ్మెల్యే గారిది మా ప్రభుత్వంది. మా ప్రభుత్వము గానీ మా ఎమ్మెల్యేని దూషించే ముందు ఒకసారి మీరు చేసిన పనులను గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ చోటే మియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున గౌడ్, సీనియర్ నాయకులు బోనాల రాజమౌళి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మోతపోతుల శివ శంకర్ గౌడ్, దూడపాక దుర్గయ్య,పుప్పాల రామారావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఓరుగంటి కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ గంధం సుధాకర్ మాజీ వార్డ్ మెంబర్ గంధం ఓధాకర్, దూడపాక శ్రీనివాస్, మహమ్మద్ సైదులు, ఎస్.కె మౌలా, పాల్గొన్నారు

# గణపురంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్21**
తెలంగాణలో అతి పెద్ద వసంత పండుగ బతుకమ్మ ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభమవుతోంది. తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఈ పండుగను వివిధ రకాల పూలతో, ప్రత్యేక నైవేద్యాలతో జరుపుకుంటారు.ఎన్నో రకాల పువ్వులతో బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు ఒక్కో పేరుతో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో పూర్తి అవుతుంది. అయితే బతుకమ్మ తొమ్మిది రోజుల నైవేద్యాలు ఏంటి? వేటితో ఎలా చేస్తారు? పూర్తి వివరాలు ఈ స్టోరీ లో చూద్దాం...

**ఎంగిలి పూల బతుకమ్మ:**
బతుకమ్మ పండుగలో మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ తో ప్రారంభమవుతుంది. దీనిని పెత్రమాస అని కూడా పిలుస్తారు. ఈ రోజు అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి ప్రత్యేకంగా తయారు చేసిన వస్తువులను సమర్పిస్తారు. ఈ పండుగ ప్రారంభం ఎంగిలి పువ్వుల అందంతో, ఆడపడుచుల ఉత్సాహంతో మరింత రంగులో కనిపిస్తుంది.

**అటుకుల బతుకమ్మ:**
బతుకమ్మ పండుగలో రెండో రోజు అటుకుల బతుకమ్మ జరుపుకుంటారు. ఇది ఆశ్వయుజ మాసంలో వచ్చే శుద్ధ పాడ్యమి నాడు ఘనంగా జరుగుతుంది. ఈ రోజున అమ్మవారికి నైవేద్యంగా సప్పిడి పప్పు (ఉప్పు లేకుండా వండిన పప్పు), బెల్లం, అటుకులు కలిపి ప్రత్యేకంగా తయారు చేసిన పదార్థాన్ని సమర్పిస్తారు. అటుకుల బతుకమ్మ ఆడపడుచుల ఉత్సాహాన్ని, పండుగ వైభవాన్ని మరింత పెంచుతుంది.

**ముద్దపప్పు బతుకమ్మ :**
బతుకమ్మ పండుగలో మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు బతుకమ్మ పండుగలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది, ఎందుకంటే ఇది ఆడపడుచుల ఉత్సాహాన్ని,చ ఆత్మీయ భక్తిని మరో దశకు తీసుకెళ్తుంది. ఈ రోజు ఉడికించిన ముద్దపప్పు, పాలు, బెల్లం వంటివి కలిపి, తానీ సూత్రం పూర్వకంగా అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ముద్దపప్పు బతుకమ్మలో నైవేద్యంగా పెట్టే ఈ పదార్థాలు శు ద్ధి, సమృద్ధి, ఆనందాన్ని సూచిస్తాయి.

**నానబియ్యం బతుకమ్మ:**
బతుకమ్మ పండుగలో నాలుగో రోజు జరుపుకునే బతుకమ్మను నానబియ్యం బతుకమ్మ అని పిలుస్తారు. ఈ రోజు బతుకమ్మ పండుగలో ప్రత్యేక స్థానం కలిగినది, ఎందుకంటే ఇది పండుగలోని మధ్య దశలోని ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ రోజున ఆడపడుచులు బతుకమ్మను ఘనంగా పూజించి, అందులో బియ్యం, పాలు, బెల్లం కలిపి తయారు చేసిన పదార్థాలను గౌరమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. నానబియ్యం బతుకమ్మ లో సమర్పించే నైవేద్యం శుద్ధి, సమృద్ధి కుటుంబంలో ఐక్యత ను సూచిస్తుంది.

**అట్ల బతుకమ్మ :**
బతుకమ్మ పండుగలో ఐదో రోజు జరుపుకునే బతుకమ్మను అట్ల బతుకమ్మ అని పిలుస్తారు. ఈ రోజు బతుకమ్మ పండుగలో ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందినది, ఎందుకంటే ఇంతకు ముందు జరిగిన మూడు%-%నాలుగు రోజుల పూజా, నైవేద్యాల తర్వాత ఈ రోజు ప్రత్యేక రీతిలో అట్లు తయారుచేసి అమ్మవారికి సమర్పిస్తారు. ఈ రోజున ఆడపడుచులు అట్లను ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. అట్లను తయారుచేసే విధానం ప్రతి కుటుంబంలో వేర్వేరు ఉండవచ్చు, కానీ ప్రధానంగా మిరియాలు, చక్కెర లేదా బెల్లం కలిపి రుచికరంగా తయారు చేస్తారు. ఈ నైవేద్యం ద్వారా భక్తి, సన్మానం, కుటుంబ శ్రేయస్సు మరియు సంప్రదాయ విలువలను ప్రతిబింబిస్తుంది.

**అలిగిన బతుకమ్మ :**
బతుకమ్మ పండుగలో ఆరో రోజు జరుపుకునే బతుకమ్మను అలిగిన బతుకమ్మ అని పిలుస్తారు. ఈ రోజు ప్రత్యేకత ఏమిటంటే, అంతకుముందు జరిగిన రోజుల్లో విధంగా బతుకమ్మకు ఎలాంటి నైవేద్యం సమర్పించవద్దు. అందుకే దీన్ని 'అలిగిన బతుకమ్మ' అని పేర్కొంటారు. ఈ రోజున పండుగలో ప్రధాన ఉద్దేశ్యం ఆడపడుచులు విశ్రాంతి, సాంత్వన పొందడం. నైవేద్యం లేకపోవడం వల్ల భక్తులు, కుటుంబ సభ్యులు పూజ, పాటలలో భాగంగా పండుగను కొనసాగిస్తూ, మిగతా రోజులకన్నా తక్కువ ఉత్సాహంతో జరుపుకుంటారు.

**వేపకాయల బతుకమ్మ :**
బతుకమ్మ పండుగలో ఏడో రోజు జరుపుకునే బతుకమ్మను వేపకాయల బతుకమ్మ అంటారు. ఈ రోజు ప్రత్యేకత ఏమిటంటే, బియ్యం పిండిని బాగా కలిపి, చిన్న చిన్న వేప పండ్ల ఆకారంలో తయారు చేస్తారు. ఈ ప్రత్యేకంగా తయారు చేసిన వేపకాయలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. వేపకాయల బతుకమ్మ సందర్భంగా ఆడపడుచులు పండుగ పాటలు పాడుతూ, బతుకమ్మ చుట్టూ రకరకాల నృత్యాలు చేస్తారు. ఇది పండుగలో ఒక ప్రత్యేక దశగా, ముందస్తు పూజా సంప్రదాయాలను కొనసాగించడమే లక్ష్యం.

**వెన్నముద్దల బతుకమ్మ**
బతుకమ్మ పండుగలో ఎనిమిదో రోజు జరుపుకునే బతుకమ్మను వెన్నముద్దల బతుకమ్మ అంటారు. ఈ రోజున నైవేద్యంగా నువ్వులు, వెన్న (లేదా నెయ్యి), బెల్లం కలిపి చిన్న వెన్నముద్దలుగా తయారు చేస్తారు. ఈ వెన్నముద్దలను అమ్మవారికి సమర్పించడం పండుగలో ప్రత్యేక ఆచారంగా నిలిచింది. వెన్నముద్దల బతుకమ్మ సందర్భంగా ఈ రోజు నైవేద్యాలు సుసంపన్నంగా ఉంటాయి.

**సద్దుల బతుకమ్మ :**
బతుకమ్మ పండుగలో తొమ్మిదో రోజు, అంటే చివరి రోజు, జరుపుకునే బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు. ఈ రోజున ఐదు రకాల పులిహోరలు (సద్దులు) తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. పెరుగన్నం,చింతపండు పులిహోర,నిమ్మకాయ అన్నం, కొబ్బరన్నం, నువ్వులన్నం.. ఇలా ఐదు రకాల సద్దులు ఉంటాయి. బతుకమ్మ పండుగలో ఈ తొమ్మిది రోజులు ప్రతిరోజూ ప్రత్యేకమైన నైవేద్యాలతో బతుకమ్మను పూజిస్తారు. చివరి రోజు కనుక ఆడపడుచులు మరింత వైభవంగా జరుపుకుంటారు.

# ములుగు జిల్లాలో ప్రారంభమైన ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
తెలంగాణలో అతిపెద్ద మహిళల పండుగ అయిన బతుకమ్మ పర్వదిన వేడుకలు ములుగు జిల్లాలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మగా పేర్చిన మహిళలు..ఆయా గ్రామాల్లోని దేవాలయాలు, బొడ్రాయిలు,బతుకమ్మ ఆట స్థలాల వద్దకు చేరుకొని బతుకమ్మలను ఒక చోట చేర్చి పండుగను ప్రారంభించారు. కోలాట పాటలు,బతుకమ్మ పాటలతో ఆయా ప్రాంగణాలు దద్దరిల్లాయి. కాగా ములుగు జిల్లా కేంద్రంలోని శివాలయంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.తొలిరోజు తంగేడు పూలతో పాటు ఇతర పూలతో గౌరమ్మను పెట్టి బతుకమ్మను పేర్చి ఎంతో ఉత్సాహంగా మహిళలు బతుకమ్మలతో శివాలయం చేరుకున్నారు.అక్కడ వివిధ బతుకమ్మ డీజే పాటలతో బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు.బతుకమ్మ ఆడేందుకు అధిక సంఖ్యలో మహిళలు హాజరై ఆడి పాడారు.

# అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలు

## బతుకమ్మలు ఆడే సమయానికి భారీ వర్షం

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :**




తెలంగాణ పూల పండుగ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో భాగంగా తొలి రోజు ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ పండుగ మండలంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. భాద్రపద మాసం అమవాస్య రోజున జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపిల్లలు ఎంతో ప్రీతి తో జరుకునే బతుకమ్మ పండగ. మొదటి రోజు పెత్తరామాస బతుకమ్మ తోపాటు 9వ రోజు సద్దుల బతుకమ్మ తో ముగించే పండగ. తంగేడు పువ్వుతో పాటు ప్రకృతిలో దొరికే ప్రతి పువ్వును తీసుకొని పేర్చీ గౌరమ్మ తో బతుకమ్మ ను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, పిల్ల పాపలతో కలిసి మహిళలు బతుకమ్మలు ఆడారు. బతుకమ్మలు ఆడే సమయానికి భారీ వర్షం రావడంతో మహిళలు ఎక్కడి వారు అక్కడే బతకమ్మలు ఆడారు. మండలంలోని అన్ని గ్రామాలలో సంబంధిత జిపి అదికారులు లైటింగ్, మైక్ సౌకర్యాలు కల్పించారు. శాంతి భద్రత నిమిత్తం స్థానిక ఎస్ఐ చింత రాజు పర్యవేక్షణ చేసారు.

# ఓసీత్రీ కార్మికుల సమస్యపై వినతిపత్రం అందజేత

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్21**
గణపురం మండల పరశురాంపల్లి పరిధిలోని ఓసీ త్రి లో పనులు నిర్వహిస్తున్న ఎస్వీఈసి కంపెనీ లో పని చేస్తున్న కార్మికులు గత మూడు రోజులుగా వారి సమస్యలపై విధులను బహిష్కరించారు. ఈ విషయమై కార్మికులు తమ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం ఆదివారం ఎస్వీఈసి కంపెనీ ప్రతినిధులకు యూనియన్ నాయకులు కార్మికులు అందజేశారు.డిమాండ్లు తీర్చేవరకు విధులను బహిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు అలాగే గణపురం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కు శాంతి భద్రతాల దృష్ట్యా ఓసీ త్రి యూనియన్ నాయకులు కార్మికులు ముందస్తు వినతి పత్రం అందజేశారు.

